SAKSHI - 22-1-2013.

## నూతన ఆవిష్కరణలతో సమాజంలో మార్పులు



మాట్లాడుతున్న ఏఎస్ రావు

జగద్గిరిగుట్ట, న్యూస్‌లైన్: కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణతో ప్రజల జీవన విధానంలో పెనుమార్పులు చోటు చేసుకుంటాయని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ ఏఎస్ రావు పేర్కొన్నారు. కళాశాలలో ఆదివారం రాత్రి జరిగిన 'ఇన్నెవేటర్స్ మీట్ 2013' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు పరిశోధనలపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పల్లె సృజన సంస్థ అధ్యక్షుడు పి.జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లో ఆవిష్కరించిన ఎన్నో వస్తువులను తమ సంస్థ వెలుగులోకి తెచ్చిందన్నారు. సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన పరికరాలను ప్రదర్శించారు. అదే విధంగా కంప్యూటర్, ల్యాప్‌టాప్‌కు ప్రత్యామ్నాయంగా 'క్యాప్‌టాప్'లనే కంప్యూటర్‌ను త్వరలోనే మార్కెట్‌లోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జితేందర్ కుమార్‌లు పాల్గొన్నారు.

ANDHRA JYOTHI

## పరిశోధనలతోనే సమాజ పురోగతి

### ఇన్నోవేటర్స్ మీట్-2013లో వక్తలు

దుండిగల్: నిరంతర పరిశోధనలు, కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణ వల్లే ప్రజల జీవన విధానంలో పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయని, పురోగతి సాధ్యమని వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ ఏఎస్ రావు అన్నారు. కుత్బుల్లాపూర్ శివారు బాచుపల్లి విజ్ఞాన్‌జ్యోతి కళాశాలలో సోమవారం నిర్వహించిన ఇన్నోవేటర్స్ మీట్ -2013 సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మనం వాడుతున్న వస్తువులన్నీ కొందరి శ్రమ ఫలితమేనన్నారు. విద్యార్థులు కాలేజీ రోజుల నుంచే చదువుతో పాటు పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు.

### ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే మరిన్ని అద్భుతాలు..

పల్లె సృజన సంస్థ అధ్యక్షుడు బ్రిగేడర్ పి. జ్ఞానేశ్యామ్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పల్లెల్లో ఆవిష్కృతమైన వస్తువులను తమ సంస్థ వెలుగులోకి తెచ్చిందన్నారు. మార్కెటింగ్‌పై అవగాహన లేక పల్లెల్లో సృష్టించిన పరికరాలు ప్రజలకు అందుబాటులోకి రావడంలేదన్నారు. వీరికి ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఐకేపీ నాలెడ్జ్ పార్క్ నిర్వాహకుడు జితేందర్ కుమార్ మాట్లాడుతూ పరిశోధనలపై ఉత్సాహం ఉన్న విద్యార్థులకు తమ సంస్థ చేయూతనందిస్తుందన్నారు. త్వరలో క్యాప్‌టాప్ పేరుతో ఓ కంప్యూటర్‌ను తమ సంస్థ విడుదల చేస్తుందని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ANDHRA BHOOMI

## పరిశోధనలపై విద్యార్థులు దృష్టి సారించాలి

కుత్బుల్లాపూర్, జనవరి 21: విద్యార్థులు విద్యతో పాటు పరిశోధనలపై దృష్టి సారించాలని విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా. ఎఎస్ రావు అన్నారు. సోమవారం బాచ్‌పల్లి విజ్ఞాన్‌జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల్లో ఏర్పాటు చేసిన ఇన్‌వాయిస్ మీట్- 2013 ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జీవన విధానాలలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయని, వాటికి అనుగుణంగా విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.జితేందర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యతతో పరిశోధనలు చేయాలన్నారు. పల్లెపిలుపు అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ పల్లెల్లో తయారు చేస్తున్నా వస్తువులకు ఆదరణ కరువైందని అన్నారు.